చలో జనగామ పోస్టర్ ఆవిష్కరణ

ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి. కృష్ణా నాయక్

జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 16 నవంబర్ 2026 పేజీలు : 8

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- అర్హులందరికీ చేయూత పింఛన్లు.. మంత్రి పొంగులేటి
- బీరోలులో లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ
- తిరుమలాయపాలెం అభివృద్ధికి రూ.72.5 కోట్లతో పనులు

తిరుమలాయపాలెం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన - మిగతా6లో



ఐక్యతకు పిలుపు..

ఆత్మగౌరవ పోరుకు నగారా!



8

- వనభోజనాల పేరుతో కాలయాపన వద్దు.. కాపులందరూ ఏకతాటిపైకి రావాలి
- ఖమ్మం కార్పొరేషన్‌పై కాపుల జెండా ఎగరాలి: గుండాల (ఆర్జీసీ) కృష్ణ
- మేకల సంగయ్య కూడబెట్టిన సంఘం ఆస్తులపై లెక్క తేలాల్సిందే!
- రాష్ట్రాలు వేరైనా మీ కష్టసుఖాల్లో నేనున్నా ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు
- జనగణనలో తగ్గిన వాటాపై సమరశంఖం పూరించాలి చందు జనార్ధన్
- కనువిందు చేసిన సాంస్కృతిక వైభవం



ఎనిమిదేళ్లకే కరాటేలో బ్లాక్‌బెల్ట్..

జాతీయస్థాయిలో 12 స్వర్ణాలు

చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభతో కిష్టారం బాలుడి అరుదైన ప్రతిభ

కోచ్ చంద్రశేఖర్ శిక్షణలో రాణింపు.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విజయాల బాటలో వివిన్ విక్

5

హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి... ఏఐటీయూసీ



సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి) మండలం పరిధిలోని, వివిధ గ్రామాల్లో సీజన్ హమాలీలుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సంక్షేమబోర్డు ను ఏర్పాటు చేయాలని, ఏఐటియుసి ఖమ్మం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలు పని చేసేటప్పుడు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, వాళ్ళ కుటుంబాలకు ఆసరాగా నిలబడాల్సిన అవసరం ఈ ప్రభుత్వాలపై ఉందని, అందుకొరకే హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా వారి కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే పెరిగిన నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు చెన్నారావు, రాము, శ్రీనివాసరావు, ఏచూరి అప్పారావు, చింతల వెంకటేశ్వరరావు, నబి, పుల్లయ్య, నాగేశ్వరరావు, ప్రసాద్, ఏసుబాబు, తిరుమలరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ప్రారంభం సీనియర్ సిటిజన్ పాఠకులకు సన్మానం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎండీ ఖాదర్ బాబా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రంథాలయానికి విశేష సేవలు అందిస్తూ,నిరంతరం పుస్తక పఠనాన్ని కొనసాగిస్తున్న సీనియర్ సిటిజన్ పాఠకులను చైర్మన్ ఘనంగా సన్మానించినారు. అనంతరం పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించేందుకు బుక్ రీడింగ్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు,పుస్తకాల ప్రాధాన్యత,రచయితల ఆలోచనలు, విజ్ఞానాభివృద్ధిపై బుక్ టాక్ సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ,గ్రేడ్-1 లైబ్రేరియన్ సి. మల్సూర్,గ్రేడ్-3 లైబ్రేరియన్లు బాబు,వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

చలో జనగామ పోస్టర్ ఆవిష్కరణ

ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి. కృష్ణా నాయక్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్

సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి) సత్తుపల్లి నియోజవర్గం. ఎన్టీఆర్ నగర్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. గూగులోతు కృష్ణా నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివారం జనగామ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 29, 2026న జనగామ జిల్లా కేంద్రంలోని విజయమినీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కృష్ణ నాయక్ దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. బంజారా, లంబాడీ గిరిజనుల హక్కుల సాధన, తండాల అభివృద్ధి, గిరిజనుల భూములకు పట్టాలు, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక హక్కుల పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి అని,తండాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక తండా డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి అని, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పట్టాలు జారీ



చేయాలి అని, ఇంకా కొన్ని డిమాండ్ తో కూడిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్. జిల్లా అధ్యక్షు లు. ధర్మసోత్ దశరథ్ నాయక్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షులు పండు నాయక్. సీనియర్ నాయకులు రోశయ్య నాయక్ బీసీ నాయకుల బీరప్ప ధరావత్ రవి నాయక్ ధరావత్ నాగేంద్ర నాయక్. అర్జున్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిగ్ వర్కర్ల సంక్షేమం,భద్రత కోసం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన చట్టంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ2023 లో భారత్ జోడో యాత్ర సమయంలో హైదరాబాద్ లో గిగ్ వర్కర్లు తమ కష్టాలను రాహుల్ గాంధీకి చెప్పుకొన్నారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం, ఆయన ఆదేశాల మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమం,భద్రత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు సహచర మంత్రివర్గ సభ్యులతో కలిసి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని ఈ పథకంపై సర్వత్ర హర్షం వెలిబుచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా తెలంగాణ విడిపోయే నాటికి మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి అప్పులు కుప్పగా మార్చిందని, మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ



తర్వాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి,సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ చూరగింటున్నారని, అదే విధంగా రాష్ట్రాభివృద్ధి కొరకు పెట్టుబడులను ఆకర్షించటానికి గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేస్తే బి జె పి నాయకులు దేశ వ్యతిరేక సమ్మిట్ అనటం పై మండిపడ్డ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఇకముందైనా అవాకులు చెవాకులు మాని అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. అదే విధంగా గిగ్ వర్కర్ల కష్టానికి తగిన ఆదాయం,చట్టపరమైన రక్షణ కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు,విశ్రాంతి గృహాలు,పింఛను సదుపాయం కల్పిస్తారని అన్నారు. బి జె పి,బి ఆర్ ఎస్ పార్టీలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రాబోవు రోజుల్లో ఆపార్టీలకు అన్ని వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

చిన్నారి వైద్యానికి రూ..లక్ష ఆర్థిక సహాయం

సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి) యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన తోట గణేష్ కూతురు లహరి ప్రియ 9 సంవత్సరాలు. గత కొంతకాలంగా లివర్ వ్యాధి తో బాధపడుతుంది. పాప లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం సోషల్ మీడియా ద్వారా అందరి సహాయ సహకారాలతో రూ.1 లక్ష రూపాయలు ఫండింగ్ చేసినారు.మొత్తం ఫండింగ్ రూ. 1,00,000/- లక్ష రూపాయలు ఫౌండేషన్ ముఖ్య సభ్యులు స్వయంగా ఇంటికి వెళ్లి పాప తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న తమ పాప ప్రాణాలు కాపాడటానికి దాతల సహకారంతో లక్ష రూపాయలు సహాయం అందించిన యువభారత శక్తి ఫౌండేషన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



నేడు పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి నేడు ?పిల్లలు, ముఖ్యంగా బలహీన,వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలు తమ సమస్యలు, ఫిర్యాదులు, హక్కులకు సంబంధించిన అంశాలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేందుకు పిల్లల ప్రజావాణి కార్యక్రమం ఒక ప్రత్యేక వేదికగా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.?పిల్లల ప్రత్యేక ప్రజావాణి సందర్భంగా పిల్లల భద్రత, రక్షణ, విద్య, ఆరోగ్యం, పోషణ,అభివృద్ధి,బాలల హక్కులకు సంబంధించిన సమస్యలు స్వీకరించి,సంబంధిత శాఖలకు పంపి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. పిల్లల ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయబడుతుందని,కార్యక్రమంలో పిల్లలకు సురక్షితమైన, స్నేహపూర్వకమైన వాతావరణం కల్పిస్తూ, వారి గౌరవం, గోప్యత కు పూర్తి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పిల్లలకు సంబంధించిన సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఫిర్యాదులు, సమస్యలను నేడు కలెక్టరేట్,ఖమ్మంలో నిర్వహించే పిల్లల ప్రజావాణి ప్రత్యేక డెస్క్‌లో తెలియజేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు





తల్లాడ, నవంబర్. 15 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయిలి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు లిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అభివృద్ధి సంక్షేమం, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పార్టీలకతీతంగా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మంత్రి తుమ్మలకే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం దిశగా మంత్రి తుమ్మల అడుగులు వేస్తున్నారు అన్నారు. మంత్రి తుమ్మల ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, నాయకులు జక్కంపూడి కిషోర్, అన్నారుగూడెం మాజీ వి డి సి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, బీసీ సెల్ తల్లాడ మండల అధ్యక్షుడు కోడూరు రాము , తల్లాడ మండలం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటనారాయణ రెడ్డి , సర్పంచులు దీవెల వెంకటేశ్వరరావు, పొట్రూ శరత్ , కటికి కిరణ్ కుమార్, దేవరపల్లి శ్రీనివాసరావు, నరసింహారావు ఉప సర్పంచ్ రామకృష్ణ చారి , శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాదు, వేమిశెట్టి నాగన్న, కంచ పోగు వెంకటేశ్వర్లు, అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్, మాజీ సర్పంచ్ ఆదూరి దాసురావు, ఆదూరి బాలకృష్ణ, తేలూరి బాలకృష్ణ, కొత్తపల్లి, శ్రీనివాసరావు ,పడాల రత్తయ్య,యుగంధర్,మొగునూరి ఏసోబు, పగిడిమల్లి వెంకట్ , భూక్యా బాలకృష్ణ కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

పత్తి నీ తగలబెట్టిన గుర్తుతెలియని దుండగులు

ఆవేదన వ్యక్తం చేసిన కౌలు రైతు తన్నీరు శ్రీనివాసరావు



బోనకల్ నవంబర్ 15(ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావు తండ్రి వెంకయ్య వీరి పత్తి పంటను గుర్తు తెలియని దుండగులు సుమారు మధ్యానం రెండు గంటల సమయంలో 70 కింటల పత్తికి నిప్పు అంటించారు. మంటలు చెలరేగటంతో ఇంటి యజమానురాలు గమనించి ఇంటి చుట్టుపక్కల వాళ్ళనీ పిలవగా సకాలంలో రైతులు యూత్ పిల్లలు స్పందించి పత్తి నష్టం ఎక్కువగా కాకుండా ఆ మంటలను అదుపులోకి తెచ్చారు. కాలిన పత్తి సుమారు 10 క్వింటాలు ఉంటుందనీ బాధిత రైతు తెలిపారు. అసలే కరువు కష్ట కాలంలో రైతులు పండించిన పంటను ఇలా గుర్తుతెలియని దుండగులు కాలబెట్టడంపై గ్రామ సర్పంచ్ తుళ్లూరు లక్ష్మీ నరసయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బోనకల్ ఎస్ఐ కి తెలియజేశారు. ఇలాంటి సంఘటన ఎటువంటి రైతుకి జరగకూడదని సకాలంలో స్పందించిన యూత్ పిల్లలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరమ్మ లబ్ధిదారుడి ఇంటిని సందర్శించిన నేతలు

నిర్మాణ పనుల పురోగతిపై ఆరా



నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రజా జ్యోతి: మండలంలోని నాచేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు గట్టిగుండ్ల విజయ్ ఇంటిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ పనుల పురోగతిని వారు పరిశీలించారు. లబ్ధిదారుడితో మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్డే నారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాయిగూడెం సర్పంచ్ బోయిన వేణు, గట్టి కొండ విజయ్ ముండ్ర నాగ ప్రసాద్ మందడి లక్ష్మి చందు గట్టికొండ వెంకన్న రేగళ్ల ఎంకటి దేవ పొంగు నాగరాజు తిరుపతిరావు నరేందర్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సాహించేందుకు గోపా పురష్కారాలు.

గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు.



నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రజాజ్యోతి: గౌడ విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రతిభా పురష్కారాలు అందిస్తున్నట్లు గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలం లోని పైనంపల్లి గ్రామంలో ఆదివారం గోపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. తొలుత స్థానిక కాటమయ్య దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రతీ సంవత్సరం గౌడ విద్యార్థులు విద్యలో మరింత ముందుకు సాగేలా వారికి తగిన సహకారం అందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు, ' వ్యవసాయ కూలీలు, మరియు గీత కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలకు చదువుల పట్ల ఆసక్తి కలిగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు "తెలిపారు. గౌడ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కొలువుల సాధించే వరకు వారిలో చైతన్యం కలిగించేలా ప్రోత్సాహాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన వారికి సన్మానాలు కూడ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ఉపాధ్యాక్షుడు బొల్లికొండ దర్గయ్య, మారగాని నారాయణ, తోడేటి దుర్గాప్రసాద్, గొల్లపల్లి రత్నం, మారగాని వీరబాబు, మారగాని శ్రీనివాసరావు, నరేష్, సత్యం, గోసుల మల్లిఖార్జున్, శివ, సాయి, హరికృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పగిడిమర్రి కమలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మెడికల్ అసోసియేషన్ సభ్యులు



నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రజా జ్యోతి: నేలకొండపల్లి మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పగిడిమర్రి వెంకటేశ్వరరావు మాతృమూర్తి పగిడిమర్రి కమలమ్మ అనారోగ్య కారణాలతో ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్త తెలుసుకున్న నేలకొండపల్లి మండలంలోని మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మండల వైద్యులు కమలమ్మ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పసుపులేటి ఉపేందర్ రావు, ఓరుగంటి నారాయణరావు, శేఖర్, అచ్యుత్ మండల వైద్యులు రాంబాబు, సొందు జహీర్, మురళి తదితరులు పాల్గొన్నారు

చలోజనగామ పోస్టర్ ఆవిష్కరణ

ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్ జిల్లా అధ్యక్షులు దశరధ్ నాయక్.

తల్లాడ , నవంబర్ 15 (ప్రజా జ్యోతి) : సత్తుపల్లి నియోజవర్గం, ఎన్టీఆర్ నగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గూగులోతు కృష్ణా నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరధ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జనగామ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో నవంబర్ 29, 2026 న జనగామ జిల్లా కేంద్రంలోని విజయమినీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కృష్ణ నాయక్, దశరధ్ నాయక్ పిలుపునిచ్చారు. బంజారా, లంబాడీ గిరిజనుల హక్కుల సాధన, తండాల అభివృద్ధి, గిరిజనుల భూములకు పట్టాలు, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక హక్కుల పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎల్ హెచ్ పి ఎస్ ప్రధాన డిమాండ్లు:

1. రాష్ట్రంలోని తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి.
2. తండాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక తండా డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి.
3. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పట్టాలు జారీ చేయాలి.
4. గిరిజన ఉద్యోగ నియామకాల్లో , ఏజెన్సీ ప్రాంతాల్లో 100% రూలకు అమలు చేయాలి.



5. గిరిజనులకు పెంచిన 10% రిజర్వేషన్ లకీ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే చర్యలు చేపట్టాలి.
6. దేశవ్యాప్తంగా 15కోట్ల బంజారాల మాతృభాష అయిన గోర్బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలి.
7. గిరిజనుల ఉద్యోగులపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులు ఆపి, పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేయాలి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్, జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరధ్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్, పెనుబల్లి మండల అధ్యక్షులు పండు నాయక్, సీనియర్ నాయకులు రోశయ్య నాయక్, బీసీ నాయకుల బీరప్ప ధరావత్ రవి నాయక్, ధరావత్ నాగేంద్ర నాయక్, అర్జున్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా రైతు మహాసభలకు కథం తొక్కిన కామ్రేడ్లు"



వేంసూరు,నవంబర్15 ప్రజాజ్యోతి ఆదివారం నల్లగొండ పట్టణంలో జరగనున్న 36 వ అఖిల భారత రైతుసంఘం మహాసభల బహిరంగ సభకు వేంసూరు మండలం నుండి బయలు దేరిన బస్సు ను రైతు సంఘం మండల కార్యదర్శి అర్వపల్లి గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో: సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్, శుభునిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అర్వపల్లి నరసింహా రావు,అర్వపల్లి వెంకటేశ్వరరావు,కొత్తా సత్యనారాయణ, ఎలిగినేని రామారావు,గడిపర్తి మోహన్ రావు,డంకర శ్రీను, సాయిని వెంకటేశ్వరరావు,అర్వపల్లి మోహన్ రావు,సాధు శరత్ బాబు, పడిగల సత్యవతి,కొత్తా అప్పారావు,ఎలిగినేని రాంబాబు, నాగేశ్వరరావు,బేతిని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నకొడుకు చేతిలో కత్తిపోట్లకు గురైన బాబాయ్

విషమంగా బాధితుని ఆరోగ్య పరిస్థితి

బోనకల్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): సోదరుడి కుమారుని చేతిలో బాబాయ్ కత్తిపోట్లకు గురైన సంఘటన మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సంగాపు శ్రీనివాసరావు, సంగాపు మోహన్ రావు స్వయాన అన్నదమ్ములు. సంగాపు శ్రీనివాసరావుకి నరేంద్ర అనే కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం సంగాపు నరేంద్ర తన తండ్రి తండ్రులను ఇబ్బందులకు గురి చేస్తుంటే బాబాయి సంగాపు మోహన్ రావు సోదరి నరేంద్ర ను మందలించాడు. దీంతో ఆ రోజు నుంచి నరేంద్ర తన బాబాయి పై కక్ష పెంచుకొని తిరుగుతున్నాడు. ఈ క్రమంలో మోహన్ రావు ముష్టికుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద ఉండగా అదే సమయంలో నరేంద్ర కూడా అక్కడకు వెళ్లాడు. అయితే ఆ సమయంలో నరేంద్ర మోహన్ రావు ని చూసి అక్కడ నుంచి వెళ్లినట్లే వెళ్లి వెంటనే మోహన్ రావు వద్దకు ఆవేశంతో వచ్చి తన చేతుల గల కత్తితో ఇష్టం వచ్చినట్లు పొడిచాడు. వీపు మీద, పొట్ట మీద, నడుంపై నరేంద్ర కత్తితో పొడిచాడు. దీంతో తీవ్ర గాయాలు పాలైన మోహన్ రావు రక్తపు మడుగులో పడి కేకలు పెట్టాడు. ఆ వెంటనే నరేంద్ర అక్కడ నుంచి పారిపోయాడు. స్థానికులు స్పందించి స్థానిక ఆర్ఎంపీని తీసుకువచ్చి ప్రాథమిక చికిత్స చేయించారు. ఆ తర్వాత 108 కి సమాచారం అందించారు. 108 సిబ్బంది మోహన్ రావుని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మూడు చోట్ల బలమైన గాయాలు అయ్యాయని



వైద్యులు తెలిపినట్లు స్థానికులు తెలిపారు. అయితే సంఘటన విషయం తెలిసి బోనకల్ ఎస్సై మాచినేని రవి సంఘటన స్థలానికి వెళ్లారు. నరేంద్రను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మోహన్ రావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

ఆత్మీయతల పందిరిలో కార్తీక వనభోజన మహోత్సవం





కుమ్మర, శాలివాహన, ప్రజాపతి, కే ఎస్ పి గ్రూప్ ఆధ్వర్యంలో వైభవంగా వేడుక

పచ్చని ప్రకృతి ఒడిలో కనువిందు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

కుటుంబ సమేతంగా తరలివచ్చిన కులబాంధవులు ఆత్మీయ పలకరింతలతో సందడి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తల్లాడ మండలంలో కుమ్మర,శాలివాహన, ప్రజాపతి,ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన సంఘం (కే ఎస్ పి గ్రూప్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'కార్తీక వనసమారాధన (వనభోజనాలు),ఆత్మీయ సమ్మేళన మహోత్సవం' అంబరాన్నంటింది.తల్లాడ – కల్లూరు ప్రధాన రహదారిలోని గుంటుపల్లి శ్యాము పచ్చని మామిడితోట ఆదివారం ఉదయం నుండే కులబాంధవుల ఆత్మీయ పలకరింతలు, చిన్నారుల కేరింతలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.?భక్తిశ్రద్ధలతో ప్రారంభం ఆటపాటలతో ఉదయం 8:00 గంటలకు సంప్రదాయబద్ధంగా ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం 8:30 గంటలకు అతిథులకు అల్పాహారం అందించారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన 'ఆత్మీయ సమ్మేళన సభ'లో పెద్దలు, యువకులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఐక్యతా రాగాన్ని ఆలపించారు.?సహపంక్తి భోజనాలు ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు,మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాలు ఆత్మీయతను మరింత పెంచాయి. ఒకే కుటుంబంలా అందరూ కలిసి భోజనాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 2:30 గంటలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చిన్నారుల నృత్యాలు, మహిళల ఆటపాటలు,పెద్దల సరదా ముచ్చట్లతో మామిడితోట మారుమోగింది.సాయంత్రం 4:30 గంటలకు తేనీటి విందుతో ఈ మధుర ఘట్టం ముగిసింది.

?ఉమ్మడి ఖమ్మం జిల్లా కే ఎస్ పి గ్రూప్ ఆధ్వర్యంలో అత్యంత క్రమశిక్షణతో,జనరంజకంగా సాగిన ఈ వనసమారాధన మహోత్సవం అందరి మదిలో మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు,సంఘం పెద్దలు

గుమ్మడిదల వెంకటనారాయణ కే ఎస్ పి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు

మల్లెల రామనాథం బిసి ఐక్యవేదిక నాయకులు

దునుకు వేలాద్రి ఓయూ ఉద్యమ నేత గుమ్మడిదల సుబ్బారావు రిటైర్డ్ (ఎస్ పి)

మల్లెల వీరనారాయణ పి ఆర్ పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కుదురుపాక నర్సయ్య తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దరిపల్లి ప్రవీణ్ కృషి విద్యాసంస్థల అధినేత కొలిచలం బ్రహ్మయ్య, కేఎస్పీ గౌరవ సలహాదారులు కోడూరి ఉమాదేవి గారు కృష్ణాపురం గ్రామ సర్పంచ్ కోడూరి వీర కృష్ణ, పాతిబండ్ల రామకృష్ణ,కే ఎస్ పి జూసత్తుపల్లి ఇంచార్జ్ దరిపల్లి వెంకటనారాయణ,దమ్మపేట నియోజకవర్గం కే ఎస్ పి జూ ఇన్చార్జ్ గంగాధర వీరయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు కే ఎస్ పి పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ కుమారస్వామి గారు

ఎనిమిదేళ్లకే కరాటేలో బ్లాక్‌బెల్ట్.. జాతీయస్థాయిలో 12 స్వర్ణాలు

సత్తుపల్లి, నవంబరు 15(ప్రజా జ్యోతి) చిన్న వయసులోనే కరాటే రంగంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ కిష్టారం గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలుడు వివిన్ విక్ అరుదైన ఘనత సాధించాడు. జాతీయస్థాయిలో నిర్వహించిన వివిధ కరాటే పోటీల్లో ఇప్పటివరకు 12 బంగారు పతకాలు కైవసం చేసుకోవడంతోపాటు, ఎనిమిదేళ్ల ప్రాయంలోనే బ్లాక్‌బెల్ట్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన చల్లా వంశీ, సుష్మ దంపతుల కుమారుడైన వివిన్ ప్రతిభ స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.



జాతీయ పోటీల్లో తిరుగులేని ప్రతిభ

చిన్ననాటి నుంచే కరాటేపై ఆసక్తి పెంచుకున్న వివిన్ విక్.. కోచ్ చంద్రశేఖర్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. ఆయన మార్గదర్శకత్వంలో నిరంతరం సాధన చేస్తూ క్రీడలోని మెళకువలను నేర్చుకున్నాడు. ఈ క్రమంలో వివిధ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రత్యర్థులతో తలపడి తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. ఇప్పటివరకు 12 స్వర్ణ పతకాలను సాధించి సత్తా చాటాడు. అంతేకాకుండా కేవలం ఎనిమిదేళ్ల వయసులోనే బ్లాక్‌బెల్ట్ సాధించడం అతడి కృషి, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.

కరాటే సంస్థ నుంచి గుర్తింపు

వివిన్ సాధించిన విజయాలను గుర్తించిన నిహోన్ షోటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా సంస్థ అతడికి గుర్తింపు కల్పించింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కోయుసి సుమన్ తల్వార్, హన్సి వి. రవీంద్ర కుమార్ బాలుడిని అభినందించి ప్రశంసించారు.

ప్రోత్సాహమే విజయానికి పునాది

కుమారుడిలోని క్రీడా ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు చల్లా వంశీ, సుష్మ చిన్నతనం నుంచే ప్రోత్సహిస్తూ శిక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నారు. కోచ్ చంద్రశేఖర్ మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల తోడ్పాటు, వివిన్ నిరంతర సాధన వెరసి ఈ విజయాలకు బాటలు వేశాయి. చిన్న వయసులోనే జాతీయస్థాయిలో 12 స్వర్ణ పతకాలు సాధించి, బ్లాక్‌బెల్ట్ అందుకున్న ఈ బాల ప్రతిభను కిష్టారం గ్రామస్థులు, అంబేద్కర్ నగర్ కాలనీవాసులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.

గెజిటెడ్ ఉపాధ్యాయుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామల పుల్లయ్య ఎన్నిక

అభినందించిన పలువురు ప్రధానోపాధ్యాయులు



బోనకల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి): ఉపాధ్యాయుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా రాయల వీరస్వామి 6వ సారి ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామల పుల్లయ్య ఎన్నికయ్యారు. వీరికి రాష్ట్ర పరిశీలకులు విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ గిరిధర్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్ దామోదర ప్రసాద్, కోశాధికారిగా కే శైలజ లక్ష్మి, స్టేట్ కౌన్సిలర్ గా ఆర్ వెంకట్రావు, కే మార్క్, టి సుబ్బారావు లు ప్రకటించారు. వీరి ఎన్నిక పట్ల మండలంలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

బోనకల్ ఎస్సై మాచినేని రవి

బోనకల్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో పాత పగలు నేపథ్యంలో సంగాపు నరేందర్ అనే వ్యక్తి, తన బాబాయి అయిన సంగాపు మోహన్ రావు (55) పై కొడవలి తో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. నాలుగు రోజుల క్రితం ఇద్దరి మధ్య జరిగిన గొడవలో మోహన్ రావు, నరేందర్‌ను కొట్టినందున కక్ష పెంచుకున్న నరేందర్, శనివారం రాత్రి సుమారు 9 గంటలకు మోహన్ రావు ఇంటి వద్దకు వెళ్లి, ఆయన బయటకు వస్తుండగా కొడవలి తో విచక్షణారహితంగా పొడిచాడు. ఈ దాడిలో మోహన్ రావుకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బోనకల్ పోలీసులు హత్యా ప్రయత్నం కేసు నమోదు చేసి, నిందితుడి ని రిమాండ్ కు పంపినట్లు బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు.

తెలంగాణ రక్షణ సేన ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జి గా నల్లమోతు అనిత చౌదరి నియామకం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : తెలంగాణ రక్షణ సేన ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అప్పల నరసింహపురం కి చెందిన నల్లమోతు అనిత చౌదరిని నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకులు కల్వకుంట్ల కవిత నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. అనిత చౌదరి గత 16 సంవత్సరాలుగా కల్వకుంట కవితతో కలిసి అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత మహిళా జాగృతి, రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత పై రాష్ట్రస్థాయిలో అనేక ఉద్యమాలు చేశారు. తను చేసిన సేవలకు, ఉద్యమాలకు గుర్తింపుగా ఈ పదవి దక్కిందని అనిత చౌదరి తెలిపారు.ఖమ్మం జిల్లా ప్రజలకు మరిన్ని సేవలు చేసే అవకాశం కల్పించిన కల్వకుంట కవితకి ధన్యవాదాలు తెలియజేసినారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





-మొదటిపేజీ తరువాయి

ప్రజల గడప వద్దకే చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఆదివారం తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో భర్తలను కోల్పోయి ఏళ్ల తరబడి పింఛన్ల కోసం ఎదురుచూసిన మహిళలకు సైతం గత ప్రభుత్వం అండగా నిలవలేకపోయిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారందరికీ చేయూత పింఛన్లు అందించే చర్యలు చేపట్టిందన్నారు. కులమతాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

పేదల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా వారికి సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లతో కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సుమారు రూ.45 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు వివరించారు. ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు తుది విడత బిల్లులను ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీని అమలు చేశామని, రైతు భరోసా కింద ఎకరాకు రెండు విడతల్లో రూ.12 వేల చొప్పున అందిస్తున్నామని పేర్కొన్నారు. సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున అదనపు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు.

మండలంలో వైద్య, విద్యారంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వెల్లడించారు. సుమారు రూ.26.5 కోట్లతో 100 పడకల ఆసుపత్రి, రూ.46 కోట్లతో పారిశ్రామిక శిక్షణ సంస్థ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సిమెంటు రహదారుల నిర్మాణంతో పాటు ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ తీగలను మార్చేందుకు సుమారు రూ.10 కోట్లు వెచ్చిస్తున్నామని వివరించారు.

నిరుపేదలు, వితంతువులు, దివ్యాంగులు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, తిరుమలాయపాలెం ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహసీల్దార్ లూథర్ విల్సన్, మరియు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి , పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ కన్వీనర్ చావా శివరామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఉపాధ్యక్షులు సామ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉన్నం రాజశేఖర్, బీరోలు గ్రామ సర్పంచ్ గుమ్మడి దేవా బిక్షం, సర్పంచ్ లు నందిపాటి మల్లికార్జున,సంగ బత్తుల స్వాతి. సుమన్ రెడ్డి, నునావత్ సమ్మక్క అశోక్, వనవాసం నరేందర్ రెడ్డి, పోట్ల కిరణ్, కర్నాటి రాజేంద్రప్రసాద్, మోర అనిల్ రెడ్డి, అన్నెపర్తి రవి, భాను, సుజాత, అనిల్, కుమార్ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య, దారావత్ సుజాత, నరసింహారావు, వీరదాసు వినోద, బోడ విజయ చంద్రు, ర చుంచు కోటయ్య, పత్తి నాగేశ్వరరావు, బత్తుల రవికుమార్, గోళ్ళ లింగయ్య, జాల కిరణ్, గద్దల సుధాకర్, అన్నపర్తి రవి, నునావత్ సమ్మక్క, మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య, షేక్ షకీల్ పాషా, గండు చంద్రయ్య, నిమ్మల వెంకన్న, వీరెల్లి రమేష్, ఓర వెంకటేశ్వర్లు, పల్లె మల్లయ్య, అంగిరేకుల సతీష్ షేక్ కరీం, పత్తి నాగేశ్వరరావు, గోళ్ళ లింగయ్య, అజ్మీర బాలాజీ, బానోత్ అనిల్,చామకూరి శ్రీనివాస్, రామిండ్ల వెంకన్న, మాగీ బాలకృష్ణ, షేక్ నాగుల్ మీరా, ధరావత్ సైదా, రామవత్ రమణ, గుగులోత్ వెంకన్న, ధరావత్ నాన్యా, మరియు మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు., వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హస్నాబాద్ గ్రామంలో 32 మందికి కొత్త పింఛన్లు

మంత్రి పొంగులేటి సమక్షంలో మంజూరు పత్రాల పంపిణీ

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ కృతజ్ఞతలు



తిరుమలాయపాలెం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి): తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో కొత్తగా 32 మందికి చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. ఆదివారం బీరోలు గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యుడు అంజయ్యతో కలిసి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ మాట్లాడుతూ.. హస్నాబాద్ గ్రామంలో 32 మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారుల గడప వద్దకు చేర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలపై పోలీసుల దాడి

ముగ్గురు అరెస్ట్, నాలుగు మోటార్ సైకిళ్లు, ఒక కోడిపుంజు, నగదు మరియు సెల్‌ఫోన్లు స్వాధీనం



వేంసూరు నవంబర్ 15 ప్రజాజ్యోతి వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంబునిగూడెం గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి కోడిపందేలు నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, వేంసూరు పోలీసుల బృందం ఈరోజు మధ్యాహ్నం సుమారు 5 గంటల సమయంలో సదరు ప్రదేశంపై దాడి నిర్వహించింది. ఈ దాడిలో కోడిపందేలు నిర్వహిస్తూ డబ్బులు పందెంగా పెడుతున్న ముగ్గురు మంది వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను గమనించిన మరికొంతమంది వ్యక్తులు తమ మోటార్ సైకిళ్లను అక్కడే వదిలిపెట్టి పరారయ్యారు. పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న వస్తువులతో సహా వేంసూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రదీప్ మాట్లాడుతూ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, కోడిపందేలు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల గురించి ప్రజలకు ఏవైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరడమైనది.

మహా పడిపూజలో పాల్గొన్న సంద్ర

అయ్యప్ప స్వాముల ఘన సత్కారం



వేంసూరు నవంబర్ 15 ప్రజాజ్యోతి మండల పరిధిలోని చోడవరం గ్రామంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య ఆదివారం పాల్గొన్నారు. చోడవరం ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు గొర్ల సత్యనారాయణ రెడ్డి తనయుడు గొర్ల వెంకట ప్రభాకర్ రెడ్డి, కుమారుడు యశ్వంత్ రెడ్డిలు అయ్యప్ప మాల ధరించిన సందర్భంగా మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సంద్ర వెంకట వీరయ్యకు అయ్యప్ప స్వాములు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం తండా మాజీ సర్పంచ్ మూడు రామదాసు, పల్లెవాడ మాజీ సర్పంచ్ గాయం రాంబాబు, పలువురు నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

తెలిసిన వారి ఇంట్లోనే చోరీ.. నిందితుడి అరెస్ట్

రూ.1.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, బైకు స్వాధీనం





కల్లూరు నవంబర్ 15 ప్రజా జ్యోతి తెలిసిన వారి ఇంట్లోకి చొరబడి బంగారు వెండి ఆభరణాలు చోరీ చేసిన నిందితుడిని కల్లూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు రూ.1.20 లక్షల విలువైన 12 గ్రాముల బంగారు ఆభరణాలు 230 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు చోరీకి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 15న ఉదయం 9 గంటల సమయంలో కల్లూరు ఎస్ఐ నాగరాజు, సిబ్బందితో ఎన్ ఎస్ పీ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున క్రమంలో ద్విచక్ర వాహనంపై తిరువూరు వైపు వెళుతున్న ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు పంచుల సమక్షంలో విచారించగా అతను ఖాన్ ఖాన్ పేటకు చెందిన భరోతు నాగ వెంకటేశ్వర్లు అలియాస్ చంటి (40) గా గుర్తించారు. విచారణలో గతంలో కల్లూరునకు చెందిన అజ్మీరా నరసింహా ఇంట్లో ఎవరూ లేని సమయంలో కరెంట్ మీటర్ వెనక ఉంచిన తాళం చెవిని తీసుకొని ఇంట్లోకి ప్రవేశించి బంగారు వెండి ఆభరణాల సంచిని చోరీ చేసినట్లు అంగీకరించాడు. చోరీ చేసిన ఆభరణాల్లో ఒక జత బంగారు జూకాలను కల్లూరు లోని విజయకృష్ణ ఫైనాన్స్ లో తనఖా పెట్టి రూ.30 వేల నగదు తీసుకున్నట్లు తెలిపాడు. మిగిలిన ఆభరణాలను ద్విచక్ర వాహనం ట్యాంకు కవర్లో దాచుకొని తిరువూరులో విక్రయించేందుకు వెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు నిందితుడు తనక పెట్టిన ఆరు గ్రాముల బంగారు జూకాలను ఫైనాన్స్ వ్యాపారి బొగ్గవరపు వెంకటేశ్వరరావు వద్ద నుంచి మిగిలిన ఆభరణాలను నిందితుడి వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తులో ఒక జత పుస్తెలు, ఒక బేబీ ఉంగరం, ఒక ముక్కుపుడక, ఒక జత జూకాలు కలిపి 12 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు జాతుల వెండి పట్టీలు కలిపి 230 గ్రాములు ఉన్నాయి. అలాగే రిజిస్ట్రేషన్ నంబర్ లేని హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు భరోతు నాగ వెంకటేశ్వర్లు ఖాన్ ఖాన్ పేట కల్లూరు పట్టణానికి చెందిన వ్యక్తిగా పోలీసులు వెల్లడించారు. ఈ చోరీ కేసును ఛేదించి నిందితుడిని అరెస్టు చేయడంలో చురుకుగా వ్యవహరించిన కల్లూరు పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేకంగా అభినందించారు.

కప్పలబంధంలో వివాహ వేడుక హాజరైన సండ్ర



కల్లూరు, నవంబర్ 15 : ప్రజా జ్యోతి కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో తల్లపురెడ్డి ప్రతాపరెడ్డి సోదరుడి వివాహ వేడుకకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్రా వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు ఈ వివాహ వేడుకలో కల్లూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్ కౌన్సిలర్ లు పెడకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, మేకల కృష్ణ, మాజీ సర్పంచ్ నందిగామ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ మందపాటి మాధవరెడ్డి, కళ్యాణ్ కిషోర్, ఖమ్మం పాటి రమేష్, కర్నాటి సాంబశివరెడ్డి, సదాశివరెడ్డి, జయ బాబు రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తలపు రెడ్డి కోటిరెడ్డి, అంజిరెడ్డి, ముక్కర నరేందర్ రెడ్డి, పుచ్చకాయల మాధవరెడ్డి, చింతోజు నాగరచారి, బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యువతను కబళిస్తున్న మత్తు మహమ్మారి

పల్లెలకూ విస్తరిస్తున్న డ్రగ్స్, గంజాయి సంస్కృతి





కల్లూరు, నవంబర్ 15 : ప్రజా జ్యోతి నేటి యువత మత్తు పదార్థాలకు బానిసవుతూ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ అండ్ ప్రెస్ మీడియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కల్లూరు లోని గౌరయ్య హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పెద్దల మాటకు గౌరవం ఇచ్చే యువతరం ఉండేదని నేడు మంచి చెప్పే పెద్దల మాటలను సైతం పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. పట్టణాలకే పరిమితమైన డ్రగ్స్ గంజాయి ధూమపానం వంటి చెడు అలవాట్లు ప్రస్తుతం పల్లెలకు కూడా విస్తరించటం ఆందోళనకరమన్నారు. కొందరు యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి చదువు క్రమశిక్షణ కుటుంబ బాధ్యతలను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలని ఉపాధ్యాయులు సామూహిక సంస్థలు సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయాలు సరఫరాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యువతను మత్తు మహమ్మారి నుంచి కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూ జే(ఐజేయూ) ఖమ్మం జిల్లా కార్యదర్శి, వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, ప్రెస్ క్లబ్ సభ్యులు ధర్నాసి రాజు, జర్పుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి హంగామా పోలీసు అంటూ బెదిరింపులు

తిరగబడ్డ కాలనీ వాసులు

చింతకాని నవంబర్ 15 ప్రజాజ్యోతి : చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామ ఎన్ఎస్ పి కోటర్స్ నందు రాత్రి 8 గంటల ప్రాంతంలో,ఎన్టీఆర్ జిల్లా అయిన వత్సవాయి మండలానికి చెందిన కానిస్టేబుల్ ను అంటు వచ్చి నాగులవంచకు చెందిన కూరపాటి పుల్లయ్య మరియు అతని కుమారుడిపై పిర్యాదు వచ్చింది అని,సదరు వ్యక్తి అయిన పుల్లయ్యను వారి వెంట బలవంతంగా తీసుకొని వెళ్లే క్రమంలో కాలనీ వాసులు అందరూ ఒక్కసారిగా అవేశానికి లోన్అవడంతో కాసేపు గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరణలోకి వెళ్తే నాగులవంచ గ్రామానికి చెందిన కూరపాటి గోపి అనే యువకుడు ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలానికి చెందిన యువతిని ప్రేమిచడని తెలిసింది. ఈ విషయం పట్ల అమ్మాయి తల్లి దండ్రులు వత్సవాయి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్ కేసును పెట్టడం జరిగింది.ఇక్కడే అసలు స్టోరీ మొదలయింది వచ్చిన సదరు పోలీస్ స్టేషన్కు చెందిన వ్యక్తి లోకల్ పోలీసుల దగ్గర పరిమిషన్ తీసుకోకుండా మరియు సమాచారం ఇవ్వకుండా ఆమ్మయి కుటుంబ సభ్యులతో కారులో వచ్చి యువకుడు తండ్రిని బలవంతంగా తీసుకువెళ్లి ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో కాలనీ వాసులు ఒక్కసారిగా సదర్ పోలీస్ వ్యక్తిని గట్టిగా ప్రశ్నిచగా తరబడుతూ సమాధానం ఇవ్వడం జరిగింది,ఈ విషయం గ్రామ పెద్దల దగ్గరకు మరియు స్థానిక పోలీస్ స్టేషన్ అధికారికి తెలియగానే ఉదయం ఇరువర్గాలను మరియు ఆమ్మయి అబ్బాయిని స్థానిక పోలీస్ స్టేషన్ అయిన చింతకాని తీసుకోని రమ్మని ఇరువురుని పంపించడం జరిగింది



ఐక్యతకు పిలుపు.. ఆత్మగౌరవ పోరుకు నగారా!





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి సంఘం అంటే కేవలం నాలుగు మాటలు, వనభోజనాలు మాత్రమే కాదు.. ఆపదలో ఉన్న ప్రతి కాపు బిడ్డకు 'నేనున్నానంటూ' భరోసానిచ్చే ఒక మహా శక్తి!" అని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల (ఆర్జీసీ) కృష్ణ ఉద్ఘాటించారు. ఆదివారం ఖమ్మంలోని కాళ్ళ రామారావు మామిడి తోటలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం, జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస వన సమారాధన వేడుక కాపుల ఐక్యతకు వేదికగా నిలిచింది.?





స్వార్థ రాజకీయాలపై నిప్పులు.. ఆస్తులపై హెచ్చరిక!

సభకు అధ్యక్షత వహించిన ఆర్జీసీ కృష్ణ మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా ఒకే వ్యక్తి సంఘాన్ని గుప్పిట్లో పెట్టుకుని,వనభోజనాల పేరుతో కాలం వెళ్లదీశారే తప్ప జాతి సంక్షేమాన్ని విస్మరించారని మండిపడ్డారు. గతంలో సంఘం కోసం మేకల సంగయ్య ఎంతో శ్రమించి కూడబెట్టిన ఆస్తులు నేడు కబ్జా కోరల్లో చిక్కుకోవడం బాధాకరమని, వాటిపై తక్షణమే స్పష్టమైన వివరణ ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. గత జ్ఞాపకాలు: 2014లో కాపు ముద్దుబిడ్డగా తనను గుర్తించి కేసీఆర్ ఖమ్మం టికెట్ ఇచ్చారని, తన ఇంటికి వచ్చి భోజనం చేసి తనపై నమ్మకం ఉంచారని గుర్తు చేసుకున్నారు. అయితే, సొంత కులానికి చెందిన కొందరు నేతలు, ముఖ్యంగా వి.హనుమంతరావు తన ఎదుగుదలను ఓర్వలేక ప్రత్యర్థులకు కొమ్ముకాయడం అత్యంత విచారకరమన్నారు.

లక్ష్యం ఖమ్మం కార్పొరేషన్: రాబోయే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాపుల సత్తా చాటాలని, కార్పొరేషన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కదలాలని పిలుపునిచ్చారు.

అంతకుముందు, ఇటీవల కన్నుమూసిన సంఘ నేతలు శభాసు శ్రీనివాస్, ఎర్ర శ్రీకాంత్, పొదిల దేవేందర్ తదితరులకు సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘన నివాళు లర్పించింది.?

వాటా తగ్గినా మౌనమెందుకు?: చందు జనార్ధన్

మున్నూరు కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ ప్రసంగిస్తూ జాతి భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 18 శాతంగా ఉన్న మన జనాభా, నేడు 3.5 శాతానికి పడిపోయినట్లు లెక్కలు చెబుతున్నా నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదు?" అని నిలదీశారు. 1 శాతం అన్యాయం జరిగిందని మంద కృష్ణ మాదిగ ఉద్యమించి సీఎం రేవంత్ రెడ్డిని కదిలించారని, మనం మాత్రం ఎందుకు మౌనంగా ఉంటున్నామని ప్రశ్నించారు. తెలంగాణ క్యాబినెట్లో ఒక్క కాపు మంత్రి కూడా లేకపోవడం మన ఐక్యతా లోపానికి నిదర్శనమని, వ్యాపార,ఉద్యోగ రంగాల్లో అణచివేతకు గురవుతున్న మన జాతిని కాపాడుకోవడానికి అవసరమైతే ప్రభుత్వంపై తిరుగుబాటుకైనా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కాకితో కబురంపినా వాలిపోతా: అంబటి రాంబాబు

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు తనదైన శైలిలో ప్రసంగించి సభికుల్లో ఉత్సాహం నింపారు. "రాష్ట్రాలు విడిపోయినా,రాజకీయ పార్టీలు వేరైనా మన రక్తబంధం ఒక్కటే. అంబటి రాంబాబు ఎప్పటికీ ఇరు రాష్ట్రాల మున్నూరు కాపు కుటుంబ సభ్యుడే!" అని స్పష్టం చేశారు. తనపై దాడి జరిగినప్పుడు తెలంగాణ నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ తనకు కొండంత బలాన్ని ఇచ్చాయని గుర్తు చేసుకున్నారు. "ఏ పార్టీలో ఉన్నా నిజమైన సేవ చేసేవాడే నిజమైన మున్నూరు కాపు. మీకు ఏ కష్టం వచ్చినా, అర్ధరాత్రి కాకితో కబురంపినా సరే నేను అండగా నిలబడతాను" అని భరోసా ఇచ్చారు. ఆర్జీసీ కృష్ణ ఎంతో కష్టపడి ఈ వేదికను నిర్మించడం అభినందనీయమన్నారు. ఆకట్టుకున్న సాంస్కృతిక సంబరం..సభ అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. యాంకర్ నీరజారెడ్డి తన మాటలతో అలరించగా, సింగర్ సంపత్ ఆలపించిన సినీ గీతాలు యువతను ఉర్రూతలూగించాయి. చిన్నారులు హర్షిత, కీర్తన ప్రదర్శించిన భరతనాట్యం, తెలుగు సంప్రదాయ నృత్యాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

తరలివచ్చిన నాయకులు, సంఘీభావం:

ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, కడవకొల్లు నరసింహారావు, బచ్చు విజయకుమార్, లక్కినేని రఘు, బచ్చు మధు, ఆకుల మూర్తి, పొన్నం వెంకటేశ్వర్లు,మూలగుండ్ల శ్రీహరి, పిన్ని కోటేశ్వరరావు, లక్కినేని సుధీర్,మడూరి సైదారావు, కనకం భద్రయ్య,రంగరాజు ఊర్మిళ, మాటేటి కిరణ్, ఎర్ర జ్ఞానేశ్, ఎర్ర అప్పారావు, రాపర్తి రాజా,నరాల నరేష్, తోట కనకారావు, రాకం శ్యామ్,పెద్దిబోయిన నాగరాజు,మాటేటి రవి, బండి నవీన్, వెన్న పండు, పత్తి శ్రీనివాస్, ఆకుల లక్ష్మి, రాధిక, సరస్వతి, మాటేటి రామారావు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు గౌడ సంఘ నేత కత్తి నెహ్రూ గౌడ్, పద్మశాలి సంఘ నేత బొమ్మ రాజేశ్వరరావు హాజరై కాపుల ఐక్యతకు తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు.